దత్తపుత్రుడు

[కథానిక]

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

1

అయిదేళ్ల వాడప్పుడు ప్రసాదరావును తెచ్చి పెంచుకున్నది సుబ్బమ్మగారు. వాడికి లక్ష్మీనారాయణశాస్త్రి అని తన భర్త గారిపేరే పెట్టించుకుని, ఆ పేరుపెట్టి పిలిచే యోగ్యత తనకు లేదుగనక "ప్రసాదం" అనే పిలిచేది...

తన దత్తతనిశ్చయమైన కొత్తలో ప్రసాదం (లేక, శాస్త్రి) తనకేదో జరగబోతున్నదని మాత్రమే తెలుసుకో కలిగాడు గాని, అది ఏమిటో గ్రహించలేక పోయినాడు. తనకు నిజంగా ఏదైనా విపత్తే జరగబోతుంటే, ఎవరో ఒకరు తనకోసం ఆదుర్దాపడరా. ఏ విపత్తూ లేకపోతే, తన తల్లి మొహం ముడుచుకుని సహం కావటానికి కారణం ఏమిటి?...ఆ రాత్రి ఒకరాత్రివేళ ఆవిడ తన పక్కలో వచ్చి ఎందుకు పడుకున్నది? తనమొహం అన్నిసార్లు ఎందుకు ముద్దుపెట్టుకున్నది? ఆవిడమొహం తన మొహానికి తడిగా ఎందుకు తగిలింది?

తనతల్లిచేసిన ఆపనికి ఆ అర్భకుడికి ఆనందం కలిగే అవకాశం కూడా ఎక్కడ? ఒక వేపు నించి అర్థంగాని భయం ఆవరించుకొచ్చిందే గాని!

ఆ తరవాత, వెంటనే కొద్దిరోజుల్లో దత్తత చేసివారు. తనకు కొత్త తల్లి వచ్చింది. ఆవిడకు జుట్టులేదు, బొట్టులేదు. ఇకముందు ఆవిడ తనకు అమ్మ! వెధవముండ అయిన అమ్మను ప్రసాదం ఊహించుకోలేక పోయినాడు. వాడి కది వెప్పనానంత అసభ్యంగా తోచింది.

దత్తత జరుగుతుంటే, వాడు ఎవరికేసీ చూడ లేకపోయినాడు. అవమానమూ, రోషమూ, దుఃఖమూ, నిరాశా ఇంకేమేమిటో వాడి చిన్న హృదయాన్ని మథించేస్తున్నై. వాడికర్థం మంత్రాలు చదివే బ్రాహ్మణ్ణి గురించి ఆత్రంగా అనవసరమైన వివరాలన్నీ గమనిస్తున్నై. ఆయన పెదిమలు ఎట్లాకదిలేదీ, ఆయనమెడమీది చర్మమూ పీకా ఎట్లా పైకీ కిందికీ అడుతున్నదీ, మంత్రాలు చదవటంలో సుక్కతీసుకు నేటప్పుడు ఆయన కనిబొమ్మలు ఏవిధంగా పైకెత్తేదీ గమనిస్తున్నాడు. తన వెనక, సమీపంలోనే కూర్చున్న తన అమ్మ—ఆ వెధవముండ గుండు ముసుగు కాదు!—"అమ్మ"మొహం ఎట్లా ఉన్నదీ, చూడకుండానే వాడికి కనిపిస్తున్నది.

దత్తత అయిపోగానే "అమ్మ" కంటనీరు పెట్టుకున్నది. తనకూడా బావురుమని ఏడుపొచ్చింది. ప్రసాదం ఏడిచాడు.

"పిల్లవాణ్ణికాస్సేపు అట్లా దొడ్లోకి తీసుకుపోయి సమదాయించవమ్మా!" అని ఒక మగగొంతు — నలభైఏళ్ల వెరిసిన గడ్డం గొంతు — కేకపెట్టింది.

"నాన్నగారూ? ఏడువకు! అట్లా ఏడుస్తారా ఎక్కడన్నా?" అన్నది అమ్మ.

"మరి, మ వ్వేడవలేదుటే?" అన్నాడు ప్రసాదం.

"మిగిలిన నలుగురు పిల్లలు లేందీ, నువ్వు నన్ను ఏమేఅని పిలవటంకూడా ఎందుకు నేర్చుకున్నావురా, నాన్నా; నీమాటలు జ్ఞాపకంవస్తే నే నేమయేదిరా?" అని ఆవిడ మళ్లీ రాదనం మొదలుపెట్టింది, ప్రసాదానికి ఏడుపొచ్చింది.

ఇంతలో ముంచుకుపోయినట్టుగా వచ్చింది ఆ ముసుగుగుండు వెధవముండ, "పిల్లవాడేడుస్తున్నాడు టమ్మా? పాపంఁఁఁఁఁ!" అంటూ.

దూరాన్నించి ఒకగర్జన వినబడింది, "వొస్సే, సుబ్బంఁఁఁఁంమ్మా" గడ్డంవెరిసిన నలభైఏళ్ల గొంతు.

"ఓఓఓయ్!" అన్నది ముసుగువెధవ వెధవముండ ముండగుండు.

"వస్టారా!" — వెరిసినపీధూది నలభైఏళ్లగద్రాతులు. బలవంతాన గుండు రుద్రాక్షల మాట ప్రకారం నడుచుకుంటూ వెళ్లింది.

"అమ్మా, నాకువాళ్ల ఆస్తిఒద్దే!" అన్నాడు ప్రసాదంఏడుపుగొంతుతో. తల్లి సమాధానం కోసం ఊపిరి బిగబట్టి చెవులురిక్కించిన దేవతల కేమీ వినిపించలేదు.

2

"అబ్బాయి, ప్రసాదం?...ఇక్కడ ఉండే పలకవేం రా, నాయనా?"

"ఎందు కేం?"

"అన్నంతినవు ట్రా?"

"నా కాకల్లేదు పో!"

"నన్నెందుకురా, నాయనా, ఇట్లా ఏడిపిస్తావ్?"

నువు మా అమ్మనేడిపించలేదేం? ఆవిడకన్నను వ్వెక్కువ వేడుస్తున్నావా?"

"హయ్యో, తండ్రి! ఏడవదూ, పాపం? కన్నకడుపుకాదూ? నిన్నెప్పుడు పెంపు డివ్వటాని కొప్పుకుందో అప్పుడే ఆవిడ కడుపుకోసుకుంది."

"నువు పెంపుడడిగితే ఇచ్చింది. లేకపోతే ఇస్తుందా ఏమిటి?"

"అడిగితేమాత్రం ఇస్తారుట్రా, నాయనా? ఇంకా ఇద్దరుకొడుకులూ ఓకూతురూ ఉన్నారు గనక ఇచ్చింది. లేకపోతే ఇస్తుందా?"

"మరి నాకోసం ఏడవటం మానేసిందా?"

"మానకుండా ఉందా ఏమిటి? ఏడిచిఏడిచి మానే సుంటుంది."

"మాఅమ్మ నాకోసం రోజూ ఏడుస్తుంది."

"నేనుమాత్రం మీ అమ్మను కాదుట్రా, నాయనా?"

"నువు మాఅమ్మ వెందుకవుతా వేమిటి? మాఅమ్మను నేను 'ఏమే' అనేవాణ్ణి, అందుకని నాకోసం ఏడుస్తుంది."

"నన్నుకూడా 'ఏమే' అనరా!"

"మా అమ్మ నాదగ్గిర పడుకుని, ముద్దుపెట్టుకునేది."

"మరీ, నేను ముద్దుపెట్టుకోబోతే తోసేస్తావెందుకురా, నాయనా?"

"నువ్వా? నీ దగ్గిర వెధవముండవాసన! నువ్వేమన్నా మాఅమ్మవా ఏమిటి నన్ను ముద్దుపెట్టుకోటానికి?"

"నేను మీఅమ్మల్లే ఏడవటంలా? చూడూ!"

"అన్నీ దొంగఏడుపులు!...నాతో అవీ ఇవీ చెప్పుతూ కూర్చుని అన్నం పెట్టవేం?"

"ఇరుగో ఒక్కక్షణం!"

"నాకు పెరుగ్గావాలి. ఉందా?"

"అయ్యో, నీకు పెరుగు లేకుండా చేస్తాను ట్రా?"

"నిన్ను అమ్మఅని పిలవటానికి లంచమేం?"

నీకిష్టం లేకపోతే పిలవకమ్మా! నన్ను, అమ్మా, అని పిలవకపోయినా పెరుగేస్తాగా? నీకు కాకుండా నీ నింకెవరికి పెట్టుకుంటాను చెప్పు!"

"మా అమ్మను చూడాలి, మాఅమ్మ దగ్గిర పడుకోవాలి, మా అమ్మ నన్ను ముద్దుపెట్టుకోవాలి, నా కన్నం బెట్టాలి, మా అమ్మ నాకు నీళ్లు పొయ్యాలి, మా అమ్మను రమ్మను. లేకపోతే నేను బడికిపోను, అన్నంతినను, నీళ్లుపోసుకోను, ఏమీ చెయ్యను."

"మీ అమ్మ, పాపం, ఇక్కడికి వచ్చి కూచోమంటే కూచోగలదా? నువ్వే వెళుదువు గాని!"

"అన్నీ వొట్టిదే! నువు పంపిస్తావా నిజంగా?"

"పంపించకపోతే అప్పుడను!"

"చూద్దాంగా!"

3

తన తల్లి కనపడగానే ప్రసాదం తల్లికేసి చేతులు చాచి, "నే నొచ్చానే, అమ్మా!" అన్నాడు. తల్లి పెద్దకేకవేసి, కొడుకుని ఆలింగనంచేసి, మొహమంతా నిమిరి, "ఒచ్చావుట్రా, నాన్నా? నా చిట్టితండ్రీ! నా బంగారుతండ్రీ! మా నాయనే! మా వరహాలే!" అని ప్రేమ కురిపించసాగింది.

"నన్ను పంపించకపోతే అన్నంతిన్నానే! బడికిపోనన్నానే! నీళ్లుపోసుకోనన్నానే!"

తల్లి ముక్కుమీదవేలు పెట్టుకుని, గుడ్లు తేలవేసి కొడుక్కేసి చూస్తూ, "అయ్యయ్యో! అట్లా అనొచ్చుట్రా, పిచ్చివెధవా!" అన్నది.

"ఏమే?" అన్నాడు ప్రసాదం, నిర్లక్ష్యంగా తల ఆడిస్తూ.

"ఆవిడ ఏమన్నా అనుకోదూ?"

"ఏమనుకుంటే?" ఇంకా నిర్లక్ష్యంగా.

"ఆవిడ కోపం రాదుట్రా? పైకట్లా అనొచ్చా?"

"ఆవెధవముండ కోపం వస్తే నాకు భయమా ఏమిటి?" అన్నాడు ప్రసాదం తన తల్లి బెదురు కాశ్చర్యపడుకూ.

తన కొడుకు ప్రయోజకత్వానికి కలిగిన ఆనందాన్ని లోపలే అణుచుకోటానికి ఆడది చెయ్యగలిగినంత ప్రయత్నం చేస్తూ, నోటిమీద చెయ్యికొట్టుకుంటూ, "అవ్వ! అవ్వ! అట్లా అనొచ్చుట్రా? ఆవిడకు తెలిస్తే ఏమంటుందీ?" అన్నది.

"ఏ మంటుందేం? నేను రోజూ ఆవిణ్ణి అంటంలా?"

"ఏమనీ?"

"వెధవముండా అని!"

తల్లి కొడుకు వంక సోద్దెంగా చూస్తూ, "ఆమాటంటే ఊరుకుంటుందీ?" అన్నది.

"ఎందుకూరుకోదూ?"

"నువ్వట్లా అన్నా, నిన్ను ఆపేక్షగా చూస్తుందిట్రా?" అన్నది తల్లి.

"పెరుగేసి పెడుతుంది!"

* * *

రాత్రివేళ భోంచేసి ప్రసాదం పడుకున్నాడు. ఇక్కడి మంచాలూ పక్కలూ అక్కడంత బాగాలేవు. లేకపోతే ఏం? ఇది అమ్మవేసిన పక్క! ఇవాళ మళ్లీ ఒకరాత్రివేళ అమ్మవచ్చి తన పక్కలో పడుకుని అదివరకల్లేనే ముద్దుపెట్టుకుంటుంది—కాని, ఏమవదు. ఇంకెందు కీడవటం? తన పెంపుడయిపోయిందిగా!...అమ్మ వచ్చి తన దగ్గిరపడుకునే దాకా తను మేలుకునే ఉండాలి...తను వచ్చిన సంతోషం పొద్దున అమ్మ ఎంత బాగా కనపరిచింది! మళ్లారోజల్లా కనబరచలేదు. కాని, లోపం ఉంటుంది!

అమ్మా, నాన్నా జాముసేపటి నించి మాట్లాడుకుంటున్నారు. తన కేమీ అర్థంకాదు. వాళ్లు మాట్లాడేది తన్ను గురించే.

"ఆవిడకి వాడంటే చాలా ఆపేక్షగా ఉన్నట్టుంది. అదీ కొంతనయమే! వాణ్ణి మనిష్టం వచ్చినప్పుడల్లా తెచ్చుకోవచ్చు ... ఆవిణ్ణి కొంత డబ్బేమైనా అడుగుతారా ఏమిటి? అంటున్నది అమ్మ.

"ఏకో చూద్దాంలే" అని విసుక్కుంటున్నాడు నాన్న.

* * *

నెలరోజులైనా సుబ్బమ్మ ఖర్చువాడికోసం కబురు చెయ్యదు. పదిరోజులనించీ ప్రసాదం తల్లిదండ్రుల ఆదుర్దా హెచ్చుతున్నది.

ఆవిడ పిల్లాణ్ణి విడిచిపెట్టేసి, ఇంకోణ్ణి పెంచుకుంటుందేమో!...

ఫాన్సీ రిస్టు వాచ్
రూ. 2-10-0

బలిష్ఠమైన లీవర్ గల్గి, సరియైన కాలమును చూపు చిన్న అందమైన చేతి లేక జేబు గడియారము రూ. 2-10, మంచిది రూ. 3-14, మేలురకపు చేతి గడియారము రూ. 4-8, గోల్డెన్ కేసు 5-4, స్త్రీలకు రూ. 6/8, 8/8, మరియు 10/8. పోస్టేజి 0-10-0. ప్రతి వాచితోను ఒక రోల్డు గోల్డు లేక తోలుపట్టా ఉచితముగా పంపబడును.

CALCUTTA CLOCK Co., (S. CEH 3966)
P. B. No. 12203 Calcutta.

వీడు ఆవిడకేం కోపం తెప్పించాడో ఏం ఖర్మమో!...

కాకపోయినా, ఆవిడమీద ఈ వెధవ కింత అలుసెట్లా వచ్చిందో! ఎవర్నీ తొందరపడి ఏ మాటా అనేవాడుకాడే!...

చాటుగా అమ్మ అబ్బాయిని కసిరింది: "నువ్వాణ్ణి ఏమన్నావురా, వెధవా?"

"'వెధవముండా!' అన్నాను."

"ఎన్నిసార్లన్నావు?"

"ఏమో! చాలాసార్లన్నాను. ప్రతిరోజూ అన్నాను. ఆవిడ వెధవముండకాదా ఏమిటి? ఆవిడదగ్గిర వెధవముండవాసన కూడానూ!"

తనని గద్దించే తల్లినీ, అప్పటికప్పుడు—ఆనాడుతనని దొడ్లోకి తీసుకువచ్చి ఏడ్చిన తల్లినీ ఒకతెగా భావించలేకపోయినాడు ప్రసాదం. ఆడదాని ఆపాయిత్యం వాడికేం తెలుసు! ఆనాడు తనని ఏడిపించటమే ఆవిడ ఆశయం అని వాడి మెరుగునూ?

4

"వాడు వట్టివెధవబోతు. వాడు అందర్నీ తిట్టటంకూడా నేర్చుకున్నాడు," అన్నాడు అబ్బాయి జనకతండ్రి.

"అందర్నీ ఎందుకు తిడతాడు పాపం? నన్నే తిడతాడు. వాడిచేత తిట్టించుకోవటం నాకు ముద్దే! నేను వాడి కా అలు సిచ్చాను," అన్నది సుబ్బమ్మగారు.

జనకతండ్రి అతిదీర్ఘనిశ్వాసం విడిచాడు. అంతగాలీ ఆయనలో ఉండి రకరకాలహృదయ మనోవికారాలు కలిగిస్తూఉండింది. ఆ నిశ్వాసవాయువుబయటికి పోగానే, ఆయన మొహంలో కొత్తకళవచ్చింది.

"వాడు, పాపం, తల్లికోసం కలవరించసాగాడు. అందుకని పంపించాను. వాడిసుఖమే నాకు కావలిసింది," అన్నది సుబ్బమ్మకూడా నిట్టూర్చి.

"బాసుండే! ఇక మీరే వాడితల్లీ! మీరు వాణ్ణి కాస్త భయపెట్టండి, లేకపోతే చెడతాడు!"

5

"ప్రసాదం?"

"ఏ మమ్మా?"

"పడుకోవుట్రా, నాయనా?"

"పడుకుంటా న్లేవే?"

"నా పిచ్చితండ్రిగదే. నన్నేవే అన్నావుటే! ఏదీ ఒకముద్దుపెట్టు! ఆరి దొంగముండా, నీ ముద్దెంత కమ్మగా ఉందిరా!...నా దగ్గిర వెధవముండవాసన సెయ్యటం లేదమ్మా?"

ప్రసాదం బిక్కమొహం వేశాడు.

"నాతండ్రి లేదులేరా!" అని సుబ్బమ్మ ఖర్రాణ్ణి తనరొమ్మున అదుముకున్నది.